కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 18, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం

- ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలి
- నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి
- అటాచ్మెంట్ కాదు జైలుకు తరలించాలి
- ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని, ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జికు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని, అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మిగతా 2లో..

# నేరడ గ్రామంలో ఘనంగా మొహరం పీర్ల పండుగ

4

# ఎర్రబారిన నల్ల నేల

2



# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

5





## అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లస్థలాలు లభిస్తాయి

- **జర్నలిస్టులు ఆందోళన చెందవద్దు టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్)**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మంలో అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇండ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొనడం జరిగినందున అర్హులైన జర్నలిస్టులు అందరికి తప్పకుండా ఇండ్లస్థలాలు లభిస్తాయి. ప్రభుత్వం ప్రస్తుతం కేటాయించిన 23 ఎకరాల భూమిని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇప్పిస్తామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అక్రెడిషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీలో 11 వందల రూపాయల సభ్యత్వం చెల్లించి సభ్యత్వం తీసుకోగలరు.సొసైటీ నిబంధనలను జర్నలిస్టులు అనుసరించాల్సి ఉంటుంది. కొందరు కావాలని రకరకాల తప్పుడు ప్రచారాలు చేస్తున్నందున వాటిని పరిగణలోకి తీసుకోవద్దని తెలియజేస్తున్నాం.నిబంధనల ప్రకారమే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతోంది.కావాలని కొందరు వ్యక్తులు అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. వాటిని నమ్మవద్దు.ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం లభించే వరకు టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) అండగా నిలబడుతోంది. నెహ్రూ నగర్ లోని పాత సీపీఐ పార్టీ కార్యాలయం బిల్డింగ్ లోని 4వ ఫ్లోర్ లో ఉన్న హౌజింగ్ సొసైటీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోంది. జర్నలిస్టులు అక్కడికి వెళ్లి సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు.

## ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం



(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారిపై సిఐ జితేందర్‌రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి, ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలికి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, నాయకులు దేవల్ల నాగేశ్వరరావు, పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబారిన నల్ల నేల



**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి :** కార్మికుల రక్తంతో తడిసిన బొగ్గుబావి. నాడు సంచలనం సృష్టించిన 43 మంది మృతి ఘటన జ్ఞాపకంగా మిగిలిన మొహరం పండుగ సందర్భంగా స్మరించుకున్నారు. మృతుల జ్ఞాపకార్థం సృతి వనం దగ్గర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ మరియు బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాడు చనిపోయిన వారి సమాధులు ను 24 ఏరియా సింగరేణి స్థలంలో మొహరం రోజున చనిపోయిన వారి జ్ఞాపకార్థం సమాధుల వద్ద పూలమాల వేసి. పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణి స్మృతివనాన్ని సుందరంగా తీర్చిదిద్ది సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందును కాపాడి పూర్వవైభవం తీసుకురావాలని టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ లిదిండిగల రాజేందర్, ఉద్యమనేత సిలివెరి సత్యనా రాయణలు తెలిపారు. ఈ మేరకు మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందులోని 24 ఏరియాలో గల స్మృతివనం నందు సమాధుల వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1938లో ఇల్లందు బావిలో జరిగిన జరిగిన అనుకొని ప్రమాదంలో అనేకమంది. సింగరేణిం కార్మికులు మృతి చెందారని ఆనాడు జరిగిన ప్రమాదానికి చింతిస్తూ సింగరేణి ఉన్నతి కొరకు పనిచేస్తూ అకాలమరణం చెందిన కార్మికుల జ్ఞాపకార్థం ప్రతీ ఏడాది ఏడాది మొహారం నాడు ఈవిధంగా సింగరేణి ఆధ్వర్యంలో నివలర్పించే కార్యక్రమం చేయటం ఆనవాయితీగా వస్తున్నదనీ వారు తెలిపారు. మొహరం నాడే ఈ విషయ ఘటన జరగటంతో మొహరం నాడు ఇల్లందు ఏరియాలో సెలవుడినమగా నేటికీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కానీ ఇప్పటికీ ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయకుండా సింగరేణి నిర్లక్ష్యం చేస్తుందని ఈ ప్రదేశాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నేతలు పేర్కొన్నారు. సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందులో నూతన బావులను సింగరేణి బావులను ఏర్పాటుచేసి ఇళ్ళందుకు పూర్వవైభవాన్ని తేవాలని జాఫర్ హుస్సేన్, దిండిగల్ రాజేందర్, సత్యనారాయణలు సింగరేణి యాజమాన్యాన్ని, ఇల్లందు జీఎం ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య.ఇల్లందు వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లాల్ సింగ్. ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు. ఇల్లందు పట్టణ కమిటీ.ఎండి జబ్బర్. అబ్దుల్ నబీ. గిన్నారపు రాజేష్.రాచపల్లి శ్రీను.సర్దార్.హరి ప్రసాద్ యాదవ్. కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రబ్బు.మైనార్టీ నాయకులు చాంద్ పాషా.యువజన నాయకులు.లలిత్ పాసి. మునిగంటి శివ. పాలడుగు రాజశేఖర్.బి సత్యనారాయణ. కుక్క రాము.ఎస్కే ఇమ్రాన్. రామ్ లాల్ పాసి.ఉద్యమ నాయకులు. గోపాల్.జనార్ధన్ కమ్మురుద్దీన్. పాల్గొన్నారు.

## కారంచేడులో కమ్మలు సృష్టించిన నరమేధానికి నేటికీ 39 ఏళ్లు..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖానాపురం హవేలీ మాల గుతపదెబ్బ రాష్ట్ర నాయకులు దారా వెంకయ్య అధ్యక్షతన ఖానాపురం అంబేద్కర్ సెంటర్ నందు కారం చెడు అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకంటి రాంబాబు మాట్లాడుతూ అధికారం, ధన, కుల అహంకారంతో కమ్మలు కారం చెడులో సృష్టించిన నరమేధం 8 మంది దళిత బిడ్డలను పొట్టన పెట్టుకున్నది. ప్రపంచమే ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచిన ఘటన అది. ఒక మనిషిని మరో మనిషి ఏ కారణం లేకుండా తక్కువ కులము అనే ఒకే ఒక కారణంగా ఆనాటి ముఖ్య మంత్రి వియ్యంకుడు చెంచు రామయ్య ఆధ్వర్యంలో కమ్మలంతా పథకం ప్రకారం దళితుల పల్లెపై పడి విచక్షణారహితంగా కత్తులతో గుడ్డలతో నరుక్కుంటూ డాక్టర్లతో తొక్కించుకుంటూ మహిళలను మానభంగం చేస్తూ సృష్టించిన నరమేధం నేటికీ కళ్ళముందే ఈ దేశ ప్రజలకు కనపడుతుంది. అంతటి దుర్మార్గమైన ఆ జాతి ని ఈ దేశంలోని దళితులు మేధావులు అభ్యుదయవాదులు నడిరోడ్డుపై నిలదీసిన రోజులవి కారంచేడు ఘటన తర్వాత ఈ దేశంలో కులం అనే సమస్య ఎజెండాగా వచ్చినది. అన్ని సమస్యలకు అగ్రకుల రాజకీయ ఆధిపత్యం కారణమని గుంతెత్తి అరిసిన సందర్భం అది. అంతటి దుర్మార్గమైన అగ్రకుల ఆధిపత్యాన్ని రాజకీయ సమాధి చేయకుండా దళిత బహుజన జాతులకు విముక్తి ఉండదని కారం చెడు తర్వాత ఎన్నో సంఘటనలు గుర్తు చేస్తూనే ఉన్నాయి అని అన్నారు. ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ చాటి మనిషిని కనికరం లేకుండా రక్తపాతాన్ని సృష్టించటం బాధాకరమని జులై 17 దళితులకు బ్లాక్ డే అని వారి ఆశయం సాధించడం అంటే దళిత బహుజన జాతులు రాజ్యాధికారాన్ని చేతికించుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డక్కలి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆందోని సురేష్, కొంగర శ్రీను, కల్లేపల్లి గోపాల్, దుర్గారావు, ఒడిగే బబ్లు, కవిత, కల్పనా, నాగమణి తదిరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

- సిపిఐ(ఎం) పోరాటంతో కదిలిన యంత్రాంగం
- వారం రోజుల్లో గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం.
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు సిపిఎం బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో సిపిఎం నేత భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు.సోమవారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేకవిద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఒకటే భవనంలో రెండు గురుకుల పాఠశాలలు నిర్వహించటం, 750 మంది విద్యార్థులకు ఐదు టాయిలెట్స్, బాత్ రూమ్స్ ఉండటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, డార్మటరీలు, డైనింగ్ హాల్, మంచినీటి సమస్య ఇబ్బందిగా ఉంటుంది తెలిపారు. ప్రభుత్వం ద్వారా మరో భవనాన్ని కేటాయించాలని, విద్యార్థుల అవస్థలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ నునావత్ సాగర్, ఎస్ఐ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాలు నిర్మూలనకు జిల్లా వ్యాప్త ఉద్యమం

- సిపిఎం జిల్లా కార్యదర్శి, నున్నా నాగేశ్వరరావు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువకులను సమీకరించి పెద్ద సంఖ్యలో గంజాయి గుట్కా, ఇతర మాదక ద్రవ్యాల పట్ల అవగాహన సదస్సులు వాటి వ్యతిరేక ఉద్యమాలు నిర్వహిం చాలని సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని అధికారుల పర్యవేక్షణ కొరవడితోందన్నారు. తెలంగాణ చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం కోసం సాయుధ పోరాట వారసత్వం గల గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలని స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి ఆందోళనలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో చేయాలని నిర్ణయించినట్లు కార్మికుల రైతాంగ వ్యవసాయ కూలీల పేద ప్రజల సమస్యలను గుర్తించి జిల్లాలో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి బుగ్గ వీటి సరళ, వై విక్రమ్ భూక్య, వీరభద్రం, బొంతు రాంబాబు, ఎర్ర శ్రీకాంత్ చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ఐ మధుబాబు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి :** బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐ ఈయర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి బుధవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితు డికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడు



తూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలి ంచిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపా రు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో ఒకటో డివిజన్ జిలుగుమాడు కాంగ్రెస్ నాయకులు దోర్నాల కృష్ణ, తీరువేదుల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు , కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, యన్నం కోటేశ్వరరావు, ఆదిమూలం శ్రీనివాసరావు, జింకల కోటేశ్వరరావు, మైలవరపు చక్రి కాంగ్రెస్ నాయకులు పాల్గొని పరామర్శించారు.

## రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు



**పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో లబ్ధిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాల్గొనాలని కోరారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కోతలు, కొరతలు, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల రుణమాఫీ చేయాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మాస్ లైన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని నిర్ణయించడానికి రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటామన్న ప్రభుత్వ ప్రకటనతో అనేకమంది రైతులు భయాందోళనలకు గురవుతున్నారని గడిచిన తొమ్మిది సంవత్సరాలగా రేషన్ కార్డులు ఇవ్వలేదని , రేషన్ కార్డులో పేర్లు తొలగించడం గాని చేర్చడం కానీ అవకాశం లేదని దీని కారణంగా దశాబ్దం కితమే వేరైనా కుటుంబాలు సైతం రేషన్ కార్డులో ఒకే కుటుంబం ఉంటే ప్రమాదం ఉంది కనుక దాని పరిగణలోకి తీసుకుంటే చాలామంది రైతులు రుణమాఫీ అమలు కాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు నిబంధన తొలగించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు .అదేవిధంగా ల్యాండ్ ఎలిజిబిలిటీ కార్డుల ద్వారా అనేక వేలమంది సన్న చిన్న కారు రైతులు రుణాలు పొందారుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి రుణమాఫీ జరిగే అవకాశం లేదని తక్షణమే ల్యాండ్ ఎలిజీబిలిటీ కార్డు ద్వారా రుణాలు పొందిన రైతులందరికీ కూడా రుణమాఫీని అమరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు .ఒక ఎకరం భూమి ఉన్న రైతులను కలిపి జేఎల్జి అనే గ్రూపులు ఏర్పర్చి దానిద్వారా రైతులకు రుణాలు ఇచ్చారని అటువంటి రైతులకు రుణమాఫీలు ప్రభుత్వ ఏం చేయదలుచుకుంది ని ఆయన ప్రశ్నించారు. సుమారు 16 లక్షల మంది తెలంగాణలో కౌలు రైతులు ఉన్నారని వీరికి ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించే ప్రయత్నం చేయటం లేదని దానివల్ల నిజంగా వ్యవసాయం చేస్తున్న కౌలు రైతుల కు అటు గిట్టుబాటు ధర రాక ఇటు రైతు భరోసా అందగా రుణాలు మాఫీ కాక మరింతగా అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కౌలు రైతును గుర్తించి వారికి పంట రుణాలు పెట్టుబడి సాయం రుణమాఫీ అందజేయాలని అన్నారు. ఆయన కోరారు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం తదితర సమస్యలను పై ప్రభుత్వం సన్నీరుగా ఉందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాకు నీరు అందిస్తున్న ప్రభుత్వం ఇల్లందు ప్రాంతాన్ని మినహాయించడం సరికాదని. ఇల్లందు ప్రాంతాన్ని కూడా సీతారామ ప్రాజెక్టులు తీసుకొచ్చి సాగునీరు తాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని వారు కోరారు .వ్యవసాయ కార్మికులకు నెలకొక్క వెయ్యి రూపాయలు చక్ర సంవత్సరానికి 12000 ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించారు కానీ ప్రకటించిందని రెక్కల తప్ప ఆస్తులు లేని వ్యవసాయ కార్మికుల విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి డబ్బులు పెన్షన్లు పోడు భూములకు పట్టాలు తదితర సమస్యలపై ఈనెల 22న తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నట్లు 29న జిల్లా కలెక్టరేట్ల ముందు ఆందోళనకి నిర్వహించాలని ఆగస్టు 21న చలో హైదరాబాద్ కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రంగయ్య చిన్న చంద్రన్న గుమ్మడి నరసయ్య వి ప్రభాకర్ గోకినపల్లి వెంకటేశ్వర్లు ముద్ద బిక్షం ఎం కృష్ణ రామకృష్ణ గుర్ర ఆచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు జి రామయ్య సివైపుల్లయ్య అవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడ గ్రామంలో ఘనంగా మొహరం పీర్ల పండుగ



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** త్యాగానికి ప్రతిరూపమైన ఇమామ్ హస్సన్, హుస్సేన్ బలిదాన గుర్తుచేసుకుంటూ నేరేడ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని నేరేడ గ్రామం లో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ దాదాపు వంద సంవత్సరాలు పైగా పండుగ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ 10 రోజులపాటు నిష్టగా నిర్వహించారు. ఇక్కడ అన్ని కులాల వారు కలిసి భయభక్తులతో పండుగ జరుపుకుంటారు. ఈ ఊరిలో ముఖ్యంగా మొహర్రం చంద్రోదయం కనబడిన రోజు నుండి ఆషురా రోజు వరకు మద్యము, మత్తు పానీయాలు మరియు మాంసాహారం ముట్టరు. ఈ సాంప్రదాయ గ్రామంలో అన్ని కులాల వారు పాటిస్తారు. బుధవారం పండుగ చివరి రోజు కావడము వలన పీర్ల ను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఒక్కరూ ఇమామ్ హస్సన్, హుస్సేన్ ఆశీర్వాదం




తీసుకొని బెల్లంతో తయారు చేసిన పానకము నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు (పటేల్), ఆలస్యం మధు, ప్రసాద్, పెద్ద నరసింహారావు, మాజీ సర్పంచ్ మాజీ జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి సాయి, కిలారు భూషయ్య, ఆలస్యం నాగేశ్వరావు, వంకాయల పాటి పెద్ద వెంకయ్య, ముస్లిం గ్రామ పెద్దలు సొందు సాహెబ్, షేక్ అఫ్జల్, పెద్ద ముజవర్ మదర్ సాహెబ్, షేక్ మీరా (పంగిడి బుజ్జ),ఎంపీటీసీ కొల్లి యామిని, మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్ రావు, గ్రామ పెద్దలు వంకాయల పాటి సత్యం, ఆలస్యం రాములు, దూసరి నేతాజీ, షేక్ జాని మీయ (రామాపురం), వడ్డేపుడి ముత్తయ్య, చెవుల ఖాదర్ బాబు ,వడ్డేపుడి క్రిష్ణ, వడ్డేపుడి బాబు, రాగం లింగబాబు, చెవుల ప్రసాద్, చేవుల తిరపయ్య, కోట బుచ్చాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన
- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన

**నేలకొండపల్లి / కూసుమంచి/ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధులు**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు. నియోజ కవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంరామచంద్రాపురంలో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రా పురం, పైనంపల్లి గ్రామాల మధ్య



నూతన చెక్ డ్యాం ఏర్పాటు కు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదార ంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించా రు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం





రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలను సందర్శిం చారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షు డు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెండ్ర అంజ య్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో... ఖమ్మం నగర ఆఫీస్ బేరర్ సదస్సు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మాల మహానా డు ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన సందర్భంగా ఈ సదస్సులో 50 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల మహానాడు గౌరవ సలహాదారులు గుంటెటి వీరభద్రం మాట్లాడుతూ మాల మహానాడు ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు వ్యతిరేకంగా స్థాపించ బడిందన్నారు.నాటి నుంచినేటి వరకు మాల మహానాడు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వాళ్ళు ఆలుపెరగని పోరాటం చేస్తుందన్నారు అంతేకాదు స్థానికంగా కూడా వివిధ ప్రాంతాలలో కులం పేరుతోటి ఆదిపత్య కులాల భౌతికదాడులు ఎక్కువైనాయి అన్నారు ఇప్పటివరకు అనేక దాడులను తిప్పికొడుతు మాల మహానాడు పనిచేస్తుందన్నారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది మల్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న టువంటి వివక్షతను ఎదుర్కొనుటకు మాల అందరూ సైనికులుగా పనిచేయాలని ఒకరికొకరు నమ్మకంగా ఉండాలని ఈర్ష రాగద్వేషాలు లేకుండా మహా సైనికులుగా టీం వర్క్ చేయాలని పేర్కొన్నారు. అట్లాగనే కమిటీలలో ఉంటూ పని చేయని వారిని డిలీట్ చేసి చురుకుగా పని చేసే వారిని కలుపుకొని ముందుకు పోవాలన్నారు వారికే కమిటీలలో ప్రధానిగా కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సదస్సు కు హాజరైనటువంటి స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద చింతమల సుందరావు కూడా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివిధ వారి యొక్క అమూల్యమైన సందేశాలను సూచనలు చేశారు. వీరితోపాటు సదస్సుకు హాజరైనటువంటి మాల మహానాడు ఆఫీస్ బేరర్ కమిటీ సభ్యులు వారి యొక్క అమూల్యమైన సందేశాలనుతెలియజేయడం జరిగింది. ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు కోశాధికారి ఎజ్జు ఏలియా ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కొప్పుల లక్ష్మీ నరసింహారావు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ కుమ్మరి వీరబాబు బిందె రమేష్ ఎర్ర గంగాధర్ కొప్పుల రామారావు పెరమళ్ళపల్లి భాస్కర్ బట్ట పోతుల ప్రకాష్ కొరివి భాస్కర్ చెవుల భాగ్యరాజ్ జానకి రాములు కే కాశయ్య జక్కంస్వాతి బండ్ల జ్యోతి కాశిమల్ల భవాని లతోపాటు ఆఫీసు బేరర్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## డి.ఎంగా పి.దినేష్ కుమార్ బాధ్యతల స్వీకారం



- పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్ డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్ (డి.ఎం)గా పి.దినేష్ కుమార్ బుధవా రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) గా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపో మేనేజర్ గా పదోన్నతి పొంది బుధవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్ లో నూతన డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. తొలి ఏకాదశి పండుగ పర్వదినాన డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని వారి పదోన్నతి ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని “ఆల్ ద బెస్ట్ సార్” అంటూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు శు భాకాంక్షలు తెలియజేశారు.తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఉపాధ్య క్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,గడ్డం అయోధ్య, అనంతారం ఏసోబు,వికే రావు,గడ్డం వెంకయ్య ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.